

గ్లోబల్ సమ్మిట్ విజయవంతం


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 236 బుధవారం10 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో

# అందరి భాగస్వామ్యం

### ఆవిష్కరణ సందర్బంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం**

**పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం**





**హైదరాబాద్,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే..**మిగతాది** 2లో...


# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

### మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన

### ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ

### స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. 2లో...



# ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

**ఇండిగోకు కేంద్రం గట్టి షాక్**

**పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు**

**ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో**



**న్యూఢిల్లీ,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు**మిగతాది** 2లో...

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు**

**ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్**



**హైదరాబాద్,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది.**మిగతాది** 2లో...


# ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

**: లోక్‌సభలో రాహుల్ గాంధీ**

**ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్**

**ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ**

**దేశంలోని వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్య**



న్యూఢిల్లీ,డిసెంబర్: 9
ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

**సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు**

**హైదరాబాద్,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు.**మిగతాది** 2లో...





# తిరుమల పరకామణి చోరీ కేసు హైకోర్టుకు మరో నివేదిక సమర్పించిన సీఐడీ

**అమరావతి,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది.**మిగతాది** 2లో...

# సినీ పరిశ్రమలకు అండదండలు

**అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం**

**సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి**మిగతాది** 2లో...

# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం**

**13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి**

**ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో 2లో...




# తెలంగాణలో చలి పంజా..

**గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**సాధారణంకంటే కనిష్టం నమోదు**

**హైదరాబాద్,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ో?గ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.
**మిగతాది** 2లో...



# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

**(మొదటి పేజి తరువాయి)**

ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29)
మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యానాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

**(మొదటి పేజి తరువాయి)**

ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు ప్రక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ్÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

**(మొదటి పేజి తరువాయి)**

ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.
చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.
ఈ సందరరేగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు.
1. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? 2. ఎస్ఐఆర్ ప్రక్రియలపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో, ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? 3. ఈసీ నియామకాలు, నిర?యాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?... అని ప్రశ్నించారు.

## తిరుమల పరకామణి చోరీ కేసు

**(మొదటి పేజి తరువాయి)**

అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరుపుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీక్రి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను బుధవారం నాటికి హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్?తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్?గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.

# సినీ పరిశ్రమలకు అండదండలు

**(మొదటి పేజి తరువాయి)**

కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

----

# విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అందరి భాగస్వామ్యం

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు. విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో
పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.
2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది. 2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**(మొదటి పేజి తరువాయి)**

పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని
అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# తెలంగాణలో చలి పంజా..

**(మొదటి పేజి తరువాయి)**

సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్టంలోనే అత్యల్ప కనిష‘ ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

**(మొదటి పేజి తరువాయి)**

హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా,
పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది..

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిని గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి బాధ్యత నాది





**రాయపర్తి/డిసెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):**రాయపర్తి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినీ గెలిపించే బాధ్యత మీది గ్రామ అభివృద్ధి బాధ్యత నాది అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎన్నిక ప్రచారంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ నాయకులు డీజే పాటలతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించి రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుంట వినోద ను గెలిపించాలని కోరారు. ప్రజలు అధికారంలో ఉన్న పార్టీకి ఓటేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెంటనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిందన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.ప్రజలు బిఆర్ఎస్ నాయకులను పట్టించుకోరని అన్నారు.కొందరు బిఆర్ఎస్ నాయకులు ఒక సంవత్సరంలో తాము మళ్లీ అధికారంలోకి వచ్చి ఎమ్మెల్యే మంత్రులు అవుతామని చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఇది ఎట్లా సాధ్యపడుతుందో ప్రజలకు చెప్పాలని అన్నారు.ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు.మహిళా సంఘాల అభివృద్ధి కోసం మండల సమైక్య సభ్యుల కోసం పెట్రోల్ బంకు ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.అరులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను అందించామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,వార్డు సభ్యులను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఆకుల సురేందర్ రావు, మచ్చ లక్ష్మీనారాయణ, బిల్లా సుభాష్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అయిత అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి అభ్యర్థి వెంకటేశ్వరావు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**తల్లాడ/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంకొత్త వెంకటగిరి తెలుగుదేశం పార్టీ బలపరిచిన,కాంగ్రెస్ పార్టీ సర్పంచిఅభ్యర్థిపోటీ చేస్తున్నానని దీవెలవెంకటేశ్వరావు, మాట్లాడుతూ టిడిపి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు తీసుకొచ్చాము ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీర ల పంపిణీ చేసి,ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే కొత్త వెంకటగిరి గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని .ఆదరించి గ్రామ సర్పంచిగా గుర్తు ఉంగరం పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ,గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థిగా, దీవెల వెంకటేశ్వరావు ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి గుర్తు ఉంగరంగుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం అదేవిధంగా పంచాయతిలో వార్డుల అభ్యర్థులను పోటీ చేస్తున్న గుర్తు ఉంగరం కుఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

## - స్వతంత్ర అభ్యర్థి కొమ్మినేని విద్య.





**రాయపర్తి/డిసెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ద్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**తల్లాడ/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణంలో కొత్తగూడెం రూట్లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ శ్రీమతి సోనియా గాంధీ ని ఉద్దేశించి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క కలను నెరవేర్చిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ అని వారు ప్రేమ మూర్తి ,ఆదర్శ నాయకురాలు సోనియా గాంధీ ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సోనియా గాంధీ సువర్ణాక్షర లిఖితం.ఆ అమృతమూర్తి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకుంటూ వారి యొక్క సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, దుండేటి వీరారెడ్డి, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, కోడూరు రాము, తాటి నరసింహారావు, వెంకట్, కటికి ప్రసాద్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రచారంలో దూసుకుపోతున్న బ్యాట్ గుర్తు అభ్యర్థి నాగేశ్వరావు



**వైరా/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**సిరిపురంగ్రామపంచాయతీ బిఆర్ఎస్, సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి నాగేశ్వరావు బ్యాటుగుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం సిరిపురం వార్డు పలు దుకాణాల్లో పనిచేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలియజేయాలని ప్రచారం చేపట్టారు. అదేవిధంగా పంచాయతిలో వార్డుల అభ్యర్థులను . స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుర్తు బ్యాటు కుఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సుధారాణి.





**తల్లాడ/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** మండలంలో గోపాల పేట స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి. తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్, ఆశీస్సులతోనే . గోపాల్ పేట కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ అభ్యర్థి తాళ్ల సుధారాణి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో సుమారు పది లక్షల గ్రాంటును తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని . 70 లక్షల గ్రాంటు తీసుకొచ్చి సుమారు గ్రామంలో అన్ని సిసి రోడ్డులుగా మార్చాము గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు పది తీసుకొచ్చాము ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీర ల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే గోపాలపేట గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ దయ ఉన్నంతవరకు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని .ఆదరించి గ్రామ సర్పంచిగా గుర్తు ఉంగరం పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు , తదితరులు హాజరయ్యారు.

,గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థిగా,తాళ్ల సుధారాణి ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సుధారాణి ఉంగరంగుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం వార్డు పలు దుకాణాల్లో పనిచేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలియజేయాలని ప్రచారం చేపట్టారు. అదేవిధంగా పంచాయతిలో వార్డుల అభ్యర్థులను పోటీ చేస్తున్న గుర్తు ఉంగరం కుఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది

# బయ్యారంలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ.

## -ఎంపిడిఓ దీపిక.




**బయ్యారం/డిసెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలో రెండవ విడత నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాలులో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రెసిడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారిని వై.దీపిక అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్,జి.మహేష్ కుమార్,పి. నాగమణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి తప్పులు దొరలకుండా నిర్వహించాలని కోరారు. అధికారులకు శిక్షణ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ఎన్నికలకు ముందు రోజు తమ యొక్క ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేసుకొని ఆ రోజు కేటాయించిన వాహనాలలో తమ యొక్క పోలింగ్ బూతులకి చేరుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్క ఓటర్ కి పోలింగ్ స్లిప్పుతో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డుని తనిఖీ చేయాలని కోరారు.ఒంటి గంట సమయంలో క్యూ లైనులో ఉన్నటువంటి వాళ్ళందరికీ కూడా టోకెన్ లను ఇచ్చి ఓటు వేసేలా చూడాలని తెలిపారు.ఎన్నికల్లో ముఖ్యంగా పీఓ డిక్లరేషన్,పీఓ డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్,పేపర్ సీల్ అకౌంట్,సందర్శన పత్రం వంటివి పూరించాలని తెలిపినారు.అలాగే ఎన్నికల ఫామ్స్ ను సీల్డ్ కవర్లు,సీల్డ్ వేయని కవర్స్ ను ఎలా పూరించాలో తెలిపారు.

# కూరాకుల ప్రసాద్ సర్పంచ్ అభ్యర్థి గుర్తు ఉంగరంపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్ధన





**వైరా/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం సిరిపురం కేజీ సిపిఎం,తెలుగుదేశం,కాంగ్రెస్ పార్టీల బలపరిచిన ,గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థిగా,ప్రజల సేవకుడు, కూరాకుల ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి కూరాకుల ప్రసాద్ ఉంగరంగుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం సిరిపురం వార్డు పలు దుకాణాల్లో పనిచేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలియజేయాలని ప్రచారం చేపట్టారు. అదేవిధంగా పంచాయతిలో వార్డుల అభ్యర్థులను పోటీ చేస్తున్న గుర్తు ఉంగరం కుఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్ల అందజేత.

## -ముఖ్యఅతిథిగా సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్ కుమార్. -అభినందనలు తెలిపిన శ్రీధర్,శ్రీవిద్య,చేతన్.





**మహబూబాబాద్/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):**
శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు నాసా కిట్ల అందజేత కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జేవిఆర్ హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు.విద్యార్థులకు నాసాకు సంబంధించిన టీ షర్టులు,స్టడీ మెటీరియల్ ను అందజేసి అనంతరం డాక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉందని,మన దేశం మేధావులకు నిలయమని శాస్త్రీయ సాంకేతిక రంగాలలో మన దేశస్థుల సేవలు సింహభాగాన్ని తీసుకుంటాయని తెలియజేశారు. విద్యార్థులు బాగా కష్టపడి నాసా ప్రాజెక్టులను అద్భుతంగా తయారు చేయాలని అన్నారు.గత సంవత్సరం వరల్డ్ సెకండ్ ప్రైజ్ సాధించిన ఈ పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరం కూడా అదే ఘనతను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.నాసా కిట్లను అందుకున్న విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ ,స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు పార్వతి గౌతమి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ,డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, నాసా ఇన్చార్జి కాశీ విశ్వనాథ్ ,పిఈటి యాకయ్య, ఉపాధ్యాయులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెం 5వ వార్డులో

# బండి ఆంజనేయులకు ప్రజల ఆదరణ

**వేంసూరు/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):**
వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ 5వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన బండి ఆంజనేయులు ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆయన యువకుడు, విద్యావంతుడు, వార్డు సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేతగా ప్రజల్లో విశ్వాసాన్ని పొందుతున్నారు.ప్రచారం సందర్భంగా బండి ఆంజనేయులు మాట్లాడుతూ, తాను వార్డు మెంబర్‌గా ఎన్నికైనట్లయితే ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ వార్డు, మీ వీధి, మీ ఇంటికి అవసరమైన ఏ ప్రభుత్వ సహాయం కావాలన్నా వెంటనే స్పందించే నాయకుడు వార్డు మెంబర్ అయి ఉండాలని, ఆ బాధ్యతను తాను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు.పంచాయతీకి వచ్చే కేంద్ర%-%రాష్ట్ర నిధులు సక్రమంగా వినియోగించబడుతున్నాయా?



దుర్వినియోగం జరుగుతుందా? పంచాయతీ ఆదాయం, వ్యయం ఎలా జరుగుతున్నాయి?ఏవీటిపై గ్రామ సభలో తీర్మానం పెట్టినప్పుడు ప్రజల తరఫున పర్యవేక్షించాల్సిన బాధ్యత వార్డు మెంబర్‌దేనని ఆంజనేయులు వివరించారు. సీసీ రోడ్లు, వీధి లైట్లు, నీటి పంపులు, అర్హులైన వారికి పెన్షన్‌లు, రేషన్%-%ఆధార్%-%మండల కార్యాలయాల్లో జరిగే పనులుఇలాంటి అంశాల్లో ప్రజలకు తోడుగా నిలబడి, వారికి కావాల్సిన చోట సహాయం చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఓటు ఒక వజ్రాయుధం. ప్రజల అవసరాలను ముందుకు పెట్టి సేవ చేసే వారినే వార్డు మెంబర్‌గా ఎన్నుకోవాలి. నేను కూడా అదే విధమైన సేవాభావంతో మీ ముందుకు వచ్చాను. మన రామన్నపాలెం గ్రామం 5వ వార్డు నుంచి పోటీ చేస్తున్న మీ బీజేపీ అభ్యర్థి బండి ఆంజనేయులు. ఆశీర్వదించండిఅని ప్రజలను కోరారు.

# కష్టకాలంలో ప్రజలతో నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే

## సునీత మహేందర్ గెలుపు ఖాయం -బ్యాట్ గుర్తుకు మద్దతివ్వాలని ఎర్రబెల్లి పిలుపు









**వర్ధన్నపేట/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):**
కష్టసమయంలో ప్రజలతో అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బిర్రు సునీత మహేందర్ మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. రైతులకు యూరియా కొరత రావడం పాలనా వైఫల్యంమన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు రాజుల్లా జీవించారని గుర్తు చేశారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది” అని మండిపడ్డారు. ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు అయ్యాయి? అన్నీ గారడీ మాటలే. అందుకే నమ్మకమైన బీఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలి పిలుపునిచ్చారు. బిర్రు సునీత మహేందర్ బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి నిలబెట్టాలని ఆయన ప్రజలను కోరారు. సర్వేలు కూడా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకె అనుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. బ్యాట్ గుర్తు కు ఓటువేసి సునీత మహేందర్ ను అధిక మెజార్టీ తో వెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ ఎంపీటీసీ దుగ్యాల మాధవరావు, మాజీ సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, గ్రామ పెద్దలు బసు వచారి తదితరులు పాల్గొన్నారు.





# కె సి ఆర్ దీక్ష చరిత్రలో నిలిచిపోతుంది

## -బి ఆర్ ఎస్ నాయకుల సంబరాలు



**సత్తుపల్లి/డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టి పోరాడిన కేసీఆర్ దీక్ష విజయవంతమైన డిసెంబర్ 9ను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విశేషంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణా తల్లి కరుణ కటాక్షాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పాలాభిషేకం అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏకతా, సంకల్ప సూచకంగా పింక్ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేశారు.కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, టౌన్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిగాయి.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్త్

## 2 వేల మంది పోలీసులతో అలర్ట్

## - 184 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ బలగాలు



**ఖమ్మంబ్యూరో/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):**గ్రామ పంచాయతీ తొలి విడత పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ భారీ ఏర్పాట్లు చేసింది. ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 2 వేల మంది పోలీసులతో కఠిన బందోబస్త్ అమల్లో ఉందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించారు.
ఎన్నికల ప్రలోభాలకు తావు లేకుండా పోలింగ్ సాగేందుకు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు. జిల్లాలో గుర్తించిన 184 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో సాయుధ బలగాలను మోహరించినట్లు చెప్పారు. అదనంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ బృందాలు నిఘాను పటిష్టం చేస్తున్నాయి. ఎన్నికలకు అంతరాయం కలిగించే అవకాశాల నేపథ్యంలో ఇప్పటి వరకు 953 కేసుల్లో 6403 మందిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కమిషనర్ వివరించారు. అక్రమంగా నిల్వ చేసిన మద్యంపై దాడులు చేసి 12 లక్షల విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సరిహద్దుల్లో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయి.జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది తమ ఆయుధాలను హెడ్‌క్వార్టర్స్‌కు అప్పగించారు. ఎన్నికల నేపథ్యంలో 207 రౌడీ షీటర్లు, 1100 మంది పాతనేరస్తుల కదలికలపై పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు.%ఎ%ఎన్నికలు జరిగే డివిజన్లకు ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. పోలింగ్ రోజున గ్రామాల వారీగా ప్రత్యేక బలగాలను మోహరించి, శాంతిభద్రతలు కట్టుదిట్టం చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల కాలం అంతా సెక్షన్ 163 బి ఎన్ స్ స్ యాక్ట్ అమల్లో ఉంటుందని అన్నారు.2000 మంది బందోబస్తులోఅడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య తదితరులతో పాటు సీఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు మొత్తం 2000 మంది బందోబస్త్‌లో పాల్గొంటున్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో సిపిఐ శక్తి ప్రదర్శన

## -తాటికాయల మహేందర్ గెలుపు కోసం ప్రచారం



**వర్ధన్నపేట/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):**
ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ బలపరిచిన తాటికాయల మహేందర్‌కు గెలుపు కట్టబెట్టాలని సిపిఐ నేతలు గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఉన్న బలమైన వజ్రాయుధం అని, ఆ ఆయుధాన్ని నిజాయితీ గల ప్రజా సేవకుల చేతిలో అప్పగిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కత్తెర గుర్తు (సీరియల్ నం. 2) పై పోటీ చేస్తున్న తాటికాయల మహేందర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ సవరణ, మౌలిక వసతుల పురోగతి వంటి అంశాలపై స్పష్టమైన దృష్టి పెట్టి పనిచేస్తారని చెప్పారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తారని పేర్కొన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి ధనస్వామ్యాన్ని తిప్పికొట్టాలని షేక్ బాష్ మియా పిలుపునిచ్చారు. ప్రజా జీవితంలో లేని వారు డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే పరిస్థితులు పెరుగుతున్నాయని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నచ్చిన అభ్యర్థికి ధైర్యంగా వినియోగించడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని అన్నారు.మధ్యాన్ని, ధనబలాన్ని ఓడించి సేవా గుణం ఉన్న తాటికాయల మహేందర్ కత్తెర గుర్తును (సీరియల్ 2) భారీ మెజార్టీతో గెలిపించండి అని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, అక్కపెల్లి రమేష్, గుండె బద్రి, చెన్నకేశవులు, అయితే యాకయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దామర కృష్ణ, శరత్, జాన్ పాల్, సువర్ణ, యాదగిరి, జనురాజు, ఆరేలి ప్రభాకర్, చిన్నపెల్లి యాకయ్య, చిలకలపల్లి నరసయ్య, టీ. బిక్షపతి, అన్నారం వెంకటమల్లు, సింగారం పవన్, దాటి శివకృష్ణ, తాటికాయల నరసయ్య, పసునూరి ఏకయ్య, కట్ట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

## రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత



**న్యూఢిల్లీ,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** )కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..



**న్యూఢిల్లీ,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

## అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు



**హైదరాబాద్,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# విజయ్ సభ వద్ద కలకలం..

## తుపాకీతో సభకు వచ్చిన వ్యక్తి

**పుదుచ్చేరి,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త)::** పుదుచ్చేరిలో నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు. భద్రతా కారణాల ద ృష్ట్యా పొరుగున ఉన్న తమిళనాడు నుంచి ప్రజలు రావద్దని పోలీసులు ముందే సూచించారు. సభా ప్రాంగణంలోకి పిల్లలు, గర్భిణులు, వ ృద్ధులకు ప్రవేశం నిరాకరించారు. పార్టీ జారీ చేసిన ప్రత్యేక క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. తాగునీరు, అంబులెన్సులు, ప్రథమ చికిత్స బ ృందాలను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు విజయ్ రోడ్ షోకు అనుమతి నిరాకరించిన పోలీసులు, కేవలం సభకు మాత్రమే కఠిన షరతులతో కూడిన అనుమతినిచ్చారు.

.............

## ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి

# మర్రిపెల్లి అనితకు బీసీ,ఎస్సీ,ఎస్టీ జాక్ ఘన మద్దతు

### టూత్ పేస్ గుర్తుకుఓటేసి గెలిపించాలి -బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ జిల్లా అధ్యక్షులు మైదం రవి







**ధర్మసాగర్/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మర్రిపెల్లి అనిత అభ్యర్థిత్వానికి హనుమకొండ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ శక్తివంతమైన మద్దతు ప్రకటించింది. మంగళవారం గ్రామంలో భారీగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో జాక్ జిల్లా అధ్యక్షులు ప్రత్యక్షంగా హాజరై అనితకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

అనిత గతంలో వార్డ్ మెంబర్‌గా సేవలందించిన అనుభవం, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే సామర్థ్యం, గ్రామాభివృద్ధిపై ఉన్న స్పష్టమైన దృష్టికోణం నాయకులు ప్రస్తావించారు. వార్డ్ స్థాయిలో పనిచేసినప్పుడు అనిత ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని, ఇప్పుడు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లగల సామర్థ్యం కలిగిన అభ్యర్థి అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. జాక్ నాయకులు మాట్లాడుతూఅనిత బీఏ విద్యార్హత కలిగిన చదువుకున్న నాయకురాలని, అభివృద్ధి పట్ల అంకితభావం, నిజాయితీ, సేవాభావం ఆమెకు ఉన్న ప్రధాన లక్షణాలని పేర్కొన్నారు. డబ్బుకు అమ్ముడుపోకుండా మన భవిష్యత్తు కోసం చదువుకున్న, నిబద్ధత కలిగిన అభ్యర్థిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామానికి వెలుగు తెచ్చే నాయకత్వం అనితదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. బీసీ%–%ఎస్సీ%–%ఎస్టీ జాక్ తరఫున అనితకు ఎన్నికల వరకు మాత్రమే కాక భవిష్యత్తులో కూడా అన్ని విధాలా మద్దతు అందిస్తామని అధికార ప్రతినిధులు తెలిపారు. గ్రామ ప్రజల ఆశలు నెరవేర్చగల సత్తా అనితకుందనీ ఆమె విజయం ధర్మసాగర్ అభివృద్ధికి దారి తీస్తుందనీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొట్టే ఏసేబు, సదానందం, నాగరాజ్, మహిళా నాయకులు, యువజనులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంతో గ్రామంలో ఎన్నికల సందడి మరింతగా ఉధృతమైంది.

# నల్లబెల్లిలో సునీత మహేందర్ ప్రచారం ఉప్పెన

## - గ్రామస్తుల నిరాజనాలు










**వర్ధన్నపేట/డిసెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):** పని చేసే నాయకులకే పట్టం కట్టండి కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బిఆర్ఎస్‌బిజెపిఎమ్మార్పీఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బిర్రు సునీత మహేందర్ రోడ్ షోలో పాల్గొన్న దయాకర్ రావుకి గ్రామస్తులు కోలాటాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఊరంతా జనం తరలి వచ్చి నీరాజనాలు పలికారు. దయాకర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల మాట ఎడపోయిందని, రేవంత్ ప్రభుత్వం వర్ధన్నపేట నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు మాత్రమే ఓట్లు అడిగే నేతలకు అవకాశం ఇవ్వొద్దని, నిత్యం అందుబాటులో ఉండి ప్రజల కోసమే పనిచేసే నాయకురాలు సునీత మహేందర్‌ను గెలిపించాలని గ్రామస్థులను కోరారు. సునీత మహేందర్‌ను గెలిపిస్తే నల్లబెల్లిని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. డబ్బుమద్యం ఒత్తిళ్లకు లొంగకుండా బ్యాట్ గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే దారి చూపుతుందని చెప్పారు.

అభ్యర్థి సునీత మహేందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. బస్సు సమస్య ముందే పరిష్కరించుకున్నట్టు, వికలాంగులువృద్ధులు గుండె రోగుల కోసం ప్రత్యేకంగా పోరాడిన విషయాలను గుర్తు చేశారు. ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా” అని ధైర్యంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అప్పారావు, స్థానిక ఎంపీటీసీలు, బిజెపిబిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, దయాకర్ రావు అనుచరులు భారీగా పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం



**హైదరాబాద్,,డిసెంబర్9(జర్నలిస్ట్ వార్త):** భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన ’తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’ విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు. సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. ‘హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8–9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది.